ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం, జనవరి 1, 2026 పేజీలు: 4

# రెచ్చిపోయిన భూ బకాసురుడు

- జంగంపల్లిలో 5 ఎకరాల భూమి కబ్జా
- పట్టాదారును చంపేస్తామని బెదిరింపులు
- రెండు ఎకరాలు అమ్మితే 5 ఎకరాల కబ్జా
- గంగుల నరేందర్ రెడ్డి అరాచకాలకు హద్దు లేదు
- బలం ఉన్నవాడిదే బర్రె అన్న చందంగా
- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

**భిక్కనూరు, డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన లింగాల శ్రీనివాస్ గౌడ్ %o/శీ% రామా గౌడ్ కి చెందిన సర్వేనెంబర్237/120 గల భూమిని జంగంపల్లి వాస్తవీడు గంగుల నరేందర్ రెడ్డి కబ్జా చేశాడని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో లింగాల శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు





చేశాడు. ఈ సర్వే నెంబర్లు ఐదు ఎకరాల భూమి ఉండగా దానిలో రెండు ఎకరాలు తన తండ్రి రామ గౌడ్ గంగుల నరేందర్ రెడ్డి కి అమ్మాడని, ఆ సమయంలో శ్రీనివాస్ గౌడ్ బ్రతుకుతెరువు కోసం దుబాయిలో ఉన్నానని తనకు తెలియకుండా తన సంతకం లేకుండా తన తండ్రి రెండు ఎకరాల భూమిని అమ్మడని గత 25 సంవత్సరాల నుండి ఆ ఐదు ఎకరాల భూమిలో తన తండ్రికి చెందిన భూమిగా రికార్డులో ఉన్నది అని, ఈసీ రికార్డుల్లో ఇప్పటికీ తన తండ్రి పేరే చూపిస్తోందని అయినప్పటికీ కొత్త పాసుబుక్కు ఎలా వచ్చింది అని అతను వాపోతున్నాడు. ఈ విషయమై స్థానికంగా భిక్కనూరులోని తహసిల్దారు కార్యాలయంలో ప్రజావాణిలో మూడుసార్లు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇలాంటి స్పందన లేకపోవడంతో, బలం కలవానిదే బర్రె అన్నమాట నిజమేనేమో అనిపిస్తుంది. ఈ భూమిపైన ఇంతకుముందే కోర్టులో ఫిర్యాదు చేయడం జరిగింది కోర్టు కేసు జరుగుతున్నప్పటికీ రెండు బోర్లు వేసి పొలాన్ని సాగు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నిస్తున్నాడు. నరేందర్ రెడ్డి చట్టాన్ని ఉల్లంఘించి, హద్దుల్ని అతిక్రమించి, చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టరాజ్యంగా, గుండా లాగా వ్యవహరిస్తున్నాడని బాధితుడు లింగాల శ్రీనివాస్ గౌడ్ తన మూడు ఎకరాల భూమిని తనకు ఇప్పించాలని అధికారులను ప్రజావాణిలో కోరాడు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలి

- పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానం.
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31. (ప్రజాజ్యోతి)**

పోలీసు వ్యవస్థకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులైన యన్. ప్రభాకర్ (ఏఎస్ఐ %--% జుక్కల్ పోలీస్ స్టేషన్) మరియు ఎస్కే అమీరుద్దీన్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ %--% కామారెడ్డి) లను కుటుంబ సభ్యులతో సహా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి ఘనమైన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి  పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందరరేగా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీసు శాఖకు అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో సేవలందించినందుకు వారికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలంటే ముందస్తు ప్రణాళిక

-మిగతా 2లో..

## ఆ ప్రైవేట్ పాఠశాలకు పర్మిషన్ ఉన్నట్టా లేనట్టా..?

- ఎటు తేల్చని విద్యాశాఖ
- ఎంఈఓ ను అడిగిన సమాచారం శూన్యం
- ప్రైవేట్ థాయిలకు అధికారులు వత్తాసు
- ప్రైవేట్ స్కూల్లో పర్మిషన్ లేకుండా తరగతి గదులు
- ఏకంగా జిల్లా కేంద్రంలో నడుస్తున్న బాగోతం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**

జిల్లా కేంద్రంలో ఆ పాఠశాలకు పరిమిషన్ లేని పాఠశాలలోని పిల్లలకు పాఠాలు నడుపుతున్న వైనం. ఈ ప్రైవేట్ పై ప్రభుత్వ అధికారుల వత్తాసు ఎందుకు చర్యలు తీసుకోవడంలో శూన్యం. ఈ తెర వెనకాల ఎవరెవరున్నారు. రాజకీయ నాయకుల హస్తం ఉందా..? జిల్లా యంత్రాంగం కూడా స్పందించడం లేదు ఈ విషయంపై జిల్లా అధికారుల్ని సమాచారం కోరగా కిందిస్థాయి ఎంఈఓ కు సబ్జెక్టు తెలుపమని సమాచార హక్కు లెటర్ కు విలువ లేకుండా చేసిన వైనం? అయినా పిదప ఎంఈఓ ని వివరణ కోరగా పై స్థాయి అధికారికి ఫిర్యాదు చేస్తే నేనేం చేయాలి నా వద్ద ఎలాంటి సమాచారం ఉంటుంది మీరే అర్థం చేసుకోవాలని చేతులు దులుపుకున్న వైనం.? ఇకపోతే పిల్లల భవిష్యత్తు నేటి బాలలు రేపటి

-మిగతా 2లో..



## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా

# గడపాలి

ఎంతో అవసరమని సూచించారు. శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉండేందుకు రోజువారీ వ్యాయామం, ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలని, కుటుంబ సభ్యులతో సమయాన్ని గడపాలని తెలిపారు.
అలాగే, రిటైర్మెంట్ అనంతరం వారికి అందవలసిన అన్ని ప్రయోజనాలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం అందుతుందని స్పష్టం చేశారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు.
ఎస్కే అమీరుద్దీన్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్) 1989 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, దాదాపు 37 సంవత్సరాల పాటు శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి బుధవారం పదవీ విరమణ పొందారు.
అలాగే యన్. ప్రభాకర్ (ఏఎస్ఐ %--% జుక్కల్ పోలీస్ స్టేషన్) 1990 సంవత్సరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి, సుమారు 36 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందించి బుధవారం పదవీ విరమణ పొందారు. శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన పాత్రను సమర్థంగా పోషించారు.
చివరిగా, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించి, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో, ఆనందంగా గడపాలని అదనపు ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ, అధికారులు మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ వారికి వీడ్కోలు పలికారు.
ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మధుసూదన్, ఆర్ఐలు నవీన్ కుమార్, క ృష?, సంతోష్ కుమార్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, కుటుంబ సభ్యులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వ ఫ్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన సర్పంచ్ చిందం మల్లేష్

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలో చిన్నారుల విద్యాభివ ృద్ధికి బాటలు వేస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమరీ పాఠశాలను గ్రామ నూతన సర్పంచి చిందం మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు గ్రామంలో తొలిసారిగా చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా ఫ్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ ప్రారంభత్సవంలో కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి వార్డు సభ్యులు సిద్ధం స్వామి షేక్ అజిత్ లోకోటి మోహన్ రావు దుబ్బాక సంతోష్ కనకంటి లక్ష్మి కొత్త బాలమణి కొప్పుల సాయవ్వ మాధనీ నవీన్ చేటుకూరి ప్రణీత్ పాల్గొని పాఠశాల ప్రారంభోత్సవాన్ని ఆవిష్కరించారు చిన్నారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి విద్య శుభారంభం. చేశారు ఇస్రోజీ వాడి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఘనంగా ప్రారంభించారు గ్రామంలోని పేద మధ్యతరగతి కుటుంబాల చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలని ఉద్దేశంతో ఈ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందఠరేగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ విద్య అనేదే గ్రామ అభివ ృద్ధి కి సాధ్యమవుతుందని చిన్న వయసులోనే మంచి విద్య అందిస్తే భవిష్యత్తులో పిల్లలు ఉన్నత స్థాయికి చేరుతారన్నారు అందుకే ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు పెంచుతూ ఫ్రీ పై మరి విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామక



ృష? మాట్లాడుతూ ఫ్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభంతో విద్యార్థులు సంఖ్య పెరుగుతుందని తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు ఉపాధ్యాయులు రంజిత మౌనిక ప్రైమరీ ఉపాధ్యాయురాలు జ్యోతి ఆయమ్మ సావిత్రి ఈ సందఠరేగా పాఠశాల సిబ్బంది గ్రామ పాలకవర్గం సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు విద్యా కమిటీ చైర్మన్ కవిత ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామంలో విద్యాభివ ృద్ధికి పాలకవర్గం చేస్తున్న అభివ ృద్ధి పనులకు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బాలసదనం చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31. (ప్రజాజ్యోతి)
బుధవారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో నివసిస్తున్న చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చిన్నారులతో కలసి సహపంక్తి భోజనం చేసి,వారి సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ, వారితో ఆత్మీయంగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వారు పెద్దయ్యాక ఏమవుతారో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల సమాధానాలను ఆనందంగా స్వీకరించి, వారి కలలు నెరవేరేలా క ృషి చేయాలని ప్రోత్సహించారు.
ఈ సందఠరేగా 134.9 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణాన్ని పరిశీలించి అన్ని హంగులతో మార్చి లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ రవితేజ, డి డబ్ల్యు ఓ ప్రమీల, ఈ పర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సంబంధిత అధికారులు, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు



### రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్షకు గురుకుల విద్యార్థి ఎంపిక..

**దోమకొండ డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)**

దోమకొండ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఎస్. మానస రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్షకి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ చైతన్యసుధ, గైడ్ టీచర్ కవిత తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణిత ప్రతిభా పరీక్షలో మానస ఉత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. ఎంపికైన ఆ విద్యార్థినిని బుధవారం గైడ్ గణిత ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థుల సమక్షంలో అభినందించారు.



### ఆ ప్రైవేట్ పాఠశాలకు పర్మిషన్

# ఉన్నట్టా లేనట్టా..?

పౌరులు వారికి గత రెండు నెలలు పదో తరగతి పరీక్షలు రాస్తారా? రాయిస్తారా? వాళ్లకు సర్టిఫికెట్ ఇస్తారా? ఎటు తేల్చుకోలేని విద్యార్థుల తల్లిదండ్రులు, అయోమయంలో విద్యార్థులు దీనికి కారణం ఎవరు ప్రైవేట్ యాజమాన్యాల వత్తాసు కు వారి థాయిలాలకు అలవాటైనా విద్యాశాఖ అధికారులా..? ఇకనైనా ఆర్టిఐ లెటర్ కి జవాబు ఇస్తారా లేదా లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుంది. అసలు ఆ పాఠశాలకు పర్మిషన్ ఎలా ఇచ్చారు. ఆ పాఠశాలలోని కార్యక్రమానికి మండల బాస్ ఎంఈఓ ఎలా పోగ్రామ్ కి వెళ్తారు. వెళ్లినచో పర్యవేక్షణ ఎందుకు చేయలేదు ఆ పాఠశాలపై ఆ పాఠశాల యొక్క పరిమితి ఎన్ని తరాల వరకు మాత్రమే ఉంది. ఇలాంటి విషయాలను తెలుసుకోకుండానే పాఠశాలలోని ప్రోగ్రాం లకు వెళ్లడం విసిట్ చేయడం ఎంతవరకు సమంజసం ఈ వివరణ పై ఎంఈఓ ఖచ్చితంగా స్పందించాల్సిందే. అని మేధావి వర్గం భావిస్తోంది.
ఈ విషయంపై డిఇఓ కూడా స్పందించడం లేదు. ఇకనైనా తల్లిదండ్రుల ఆవేదన పిల్లల భవిష్యత్తు ద ృశ్య జిల్లా పాలన అధికారి స్పందిస్తారని భావిస్తున్నారు.

### పౌర హక్కుల దినోత్సవం



**భిక్కనూరు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**
బిక్కనూరు మండలం భాగిర్తపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందఠరేగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పౌరుడికి ఉండవలసిన న్యాయపరమైన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, ఉత్తమ విలువలు కలిగిన వ్యక్తిగా ఉండాలని సూచించాడు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగయ్య గారి నరసింహులు , గిర్ధవర్ బాలయ్య,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, జిపిఓ రవి, కానిస్టేబుల్ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

**- నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ**
**- భూమి పూజ చేసిభూమి పూజ చేసి, నివాస ధ్రువీకరణ పత్రాలు అందజేత**

భిక్కనూరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నివాస ధ్రువీకరణ పత్రాలు అందజేసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందఠరేగా సర్పంచి వాణి వాసు యాదవ్ మాట్లాడుతూ... నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రత్యేక పథకాలు పేద ప్రజల కళ్ళల్లో ఆనందాల వెలుగులు చూడగలుగుతున్నామని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివ ృద్ధికి బాటలు వేసుకోవాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, ఈవో సిద్ధ రాములు,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు గాడి రవీందర్, ఆనంద్,వార్డు సభ్యులు బుచ్చయ్య, బాలయ్య, సునీత, తసిలిన్ బేగం పాల్గొన్నారు.



# ఆదివాసీలపై ఊచకోత విద్రోహచర్య

**జనవరి 01 ఆదివాసీ అమరవీరుల దినోత్సవం**

**గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపక కార్యదర్శి**



రామారెడ్డి డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)

సరిగ్గా డెబ్బై ఎనిమిదేళ్ళ క్రితం ఇదే రోజున (1948, జనవరి ఒకటిన) దేశంలో ఎవరూ ఊహించని దుర్మార్గపు ఊచకోత జరిగింది. అదీ.. ఎవరికీ హాని తలపెట్టని, శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న ఆదిమ నివాసులపై. 1948 జనవరి 1న మన దేశంలో ఆదివాసీలపై జరిగిన ఆ హత్యాకాండ ఫలితంగా ఆదివాసీలు నూతన సంవత్సర వేడుకలపై మక్కువ చూపరు. ప్రపంచం అంతటా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుంటుండగా భారతీయ ఆదివాసులు మాత్రం జార?ండ్ లోని ఖర్సావాన్ లోని రాణి దుర్గావతి ఆడిటోరియంలో ఆదివాసీల అమర వీరులకు ఏటా జనవరి 1న శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. అప్పుడు.. ఇప్పుడు పాలకులు ఆదివాసీల మీద జలియన్ వాలాబాగ్ (1919, ఏప్రిల్ 13) ని మించిన ఊచకోతలకు పాల్పడ్డారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న గిరిజనులు స్వయం పాలనతో కూడిన ప్రత్యేక ప్రాంతం (జార?ండ్) కావాలని చేసిన పోరాటంలో సుమారు మూడు వేలమంది గిరిజనులు ఆత్మార్పణం చెందారు.

జార?ండ్లోని ఖర్సావాన్ వద్ద ఆదివాసులపై..!

పోలీసులు జరిపిన కాల్పుల ఘటన 1919, ఏప్రిల్ 13న అమృత్ సర్ లో జరిగిన జలియన్ వాలాబాగ్ మారణకాండ కంటే ఎన్నో రెట్లు తీవ్రమైనది. దీనిని స్వతంత్ర భారత దేశంలో జరిగిన మరో జలియన్ వాలాబాగ్ ఘటనగా పేర్కొనవచ్చు. జలియన్ వాలాబాగ్ లో జనరల్ డయ్యర్ క్రూరత్వానికి 1000 మందికి పైగా ప్రాణాలను బలిగొన్నారు. 1948, జనవరి 1న స్వతంత్ర భారతదేశంలో ప్రజలు మొట్టమొదటి నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న సందర్భంలో బీహార్ (నేటి జార?ండ్) లోని ఖర్సావాన్ గోలికండ్ ప్రాంతమును ఒడిశాలో విలీనం చేయడాన్ని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారు. గిరిజనులు అధికంగా ఉండే సెరైకెలా ఖర్సావాన్ జిల్లాలోని ఖర్సావాన్ ను ఉమ్మడి బీహార్ లోనే చేర్చాలని ఆదివాసీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిమ జాతులు అధికంగా గల ఖర్సావాన్ ప్రాంతం స్టీల్ సిటీ జంషెడ్ పూర్ కు 60 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆ రోజు వారపు సంత (వీక్లీ మార్కెట్) జరుగుతుంది.

50 వేల మంది గిరిజనులు ఆనాటి ప్రత్యేక...!

జార?ండ్ ఉద్యమంలో పాల్గొన్నారు. వారి డిమాండ్ ను ఒప్పుకోని అప్పటి ప్రభుత్వం ఆదివాసీలపై మిలిటరీ ఫోర్స్ ను దింపింది. ఒరిస్సా ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని పోలీసు కంటోన్మెంట్ గా మార్చింది. ఏభై వేల మంది ఆదివాసులు ఖర్సవాన్ సంత (హట్) వద్దకు చేరుకుని ప్రత్యేక రాష్ట్రం కావాలని నినదించారు. గుమికూడిన వారిపై ఒడిశా మిలిటరీ పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దురెటనలో సుమారు 3వేల మందికి పైగా గిరిజనులు మరణించారు. ఆ సంఘటనను గుర్తుచేసుకొని జనవరి 1 అంటేనే గిరిజనులు చాలా కాలం వణికిపోయారు. అందుకే గిరిజన సంఘాలు, జైస్ సంగతన్ జనవరి ఒకటవ తేదీని 'ఆదివాసీ అమరవీరుల దినోత్సవం' గా/ బ్లాక్ డే గా ప్రకటించాయి. దీనిపై సమగ్ర నివేదికను రాజ్యాంగ పరిషత్ సభ్యుడు జైపాల్ సింగ్ ముండా ఇండియన్ కానిస్టిట్యూట్ డ్రాఫ్టింగ్ కమిటీకి అందజేశారు. ఈ సంఘటన జరిగి 78ఏండ్లు అయినా, 6 షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతాలలో పూర్తిగా గాని, 5వ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతాలలో అసలే లభించని స్వయం ప్రతిపత్తి కోసం ఆదివాసీలు ఇంకా.. ఎదురు చూస్తూనే ఉన్నారు.

# ఆగని అక్రమ ఇంటి నిర్మాణం

**-అమ్యామ్యాలతో చోద్యం చూస్తున్న అధికారులు**

**భిక్కనూరు, ప్రజా జ్యోతి :**

అధికారుల ఉనికికే సవాల్ గా మారింది ఓ ఇంటి నిర్మాణం. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలోని సర్వే నెంబర్ 1111/అ లో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ గ్రామానికి చెందిన వ్యక్తి ఒకరు హై కోర్టును ఆశ్రయించారు. డబ్ల్యుపి 28877/2025 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హై కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ డిసెంబర్ 9న జిల్లా పంచాయతీ అధికారితో సహా సర్వే ఏడి, కామారెడ్డి ఆర్డిఓ లను ఆదేశించారు. అయినప్పటికీ ఇంటి నిర్మాణం యధేచ్ఛగా చేపడుతుండడం అధికారుల అవినీతికి నిదర్శనంగా గ్రామస్తులు పేర్కొన్నారు. ఇదే అంశంపై పలుమార్లు ప్రజా జ్యోతి వెలుగులోకి తెచ్చింది. దున్నపోతు మీద వర్షం పడితేనేమి అన్న చందంగా అధికారుల తీరు. ఈ వ్యవహారంలో కామారెడ్డి డిఎల్ పి ఓ శ్రీనివాస్ విచారణాధికారిగా పలుమార్లు ఇంటి నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని ఏంపిడిఓ రాజకిరణ్ రెడ్డి, గ్రామ కార్యదర్శి లక్ష్మి తో సహా సందర్శించారు. అయినా పని మాత్రం ఆపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొత్తగా పాలకవర్గం కొలువుదీరినప్పటికి గ్రామంలో కొత్తదనం ఏమి కనిపించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణం కొనసాగుతుండడం గ్రామాల్లో పాలన దైన్యస్థితికి అద్దం పడుతుంది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ కోడూరి సాయాగౌడ్ ను వివరణ కోరగా ఇంటి నిర్మాణం ఇంకా తన దృష్టికి రాలేదన్నారు. ఇంకా గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించలేదని, సమావేశంలో చర్చిస్తామన్నారు.



## బ్రాహ్మణ తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**భిక్కనూరు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి )**

బిక్కనూరు లో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య అర్చక విభాగం అధ్యక్షులు కొడగండ్ల రామగిరి శర్మ మరియు వారి సభ్యులతో సమావేశమై ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం రోజున రాష్ట్రంలో తొలి కార్యవర్గ సమావేశం ఏర్పాటుకు నిర?యించడమైనట్టుగా, ఈ సమావేశంలో టీబీఎస్ఎస్ ఎస్ అర్చక సంఘం అధ్యక్షుడు రామగిరి శర్మ ఆతిథ్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి రామగిరి శర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.టీబీఎస్ఎస్ ఎస్ పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ, నెమలికొండ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా. ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను ద ృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ.యం.రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత తప్పనిసరి

**గాంధారి డిసెంబర్ 30(ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని జవ్వాడి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీఓ రాజేశ్వర్ బుధవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా నాణ్యతలో లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన సామగ్రితో పనులు చేయాలని తెలిపారు. నిర్మాణాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్, కాంగ్రెస్ మండల యువజన ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## నిబంధనలు మీరితే చర్యలు తప్పవు

**గాంధారి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు బుధవారం గాంధారి మండలంలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఏఎంవీఐ మధుకర్ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు

# కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరా పై ప్రత్యేక అధికారి పర్యటన





**సదాశివనగర్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ పరిస్థితులపై సమీక్ష నిర్వహించేందుకు హైదరాబాదు వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారి శైలజ, వారి బ ృందం బుధవారం జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె ముందుగా జంగంపల్లి (%ూాజూ%) మరియు సదాశివనగర్ ను సందర్శించి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, ప్రతి రైతుకు ఎకరానికి గరిష్టంగా మూడు యూరియా సంచులు మాత్రమే పంపిణీ చేయాలని, అలాగే ఎకరానికి మించి సాగు చేసే రైతులకు అవసరమైన యూరియాలో 50 శాతం వెంటనే, మిగతా సంచులను 15 రోజుల వ్యవధిలో అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

అనంతరం కామారెడ్డిలోని గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించి, ఈపాస్ (%జుూాూ%) వ్యవస్థ, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ధరల బోర్డులు, యూరియా నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. తదుపరి సదాశివనగర్ పిఏసిఎస్ సొసైటీని కూడా సందర్శించి అక్కడి యూరియా సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జిల్లా సహకార అధికారి రామ్మోహన్, సహాయ వ్యవసాయ అధికారులు అపర? , టెక్నికల్ %ూణాూ% విజయభారతి , స్టేట్ ఆఫీస్ %ూాూ% షర్మిల , టెక్నికల్ ఆఫీసర్ శివ, మండల వ్యవసాయ అధికారులు పవన్, ప్రజాపతి, నరేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కారణాలతో పదవి నుంచి తప్పుకున్న ఉపసర్పంచ్



**రాజంపేట డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండలం పొందుర్తి గ్రామ ఉపసర్పంచ్ బిక్కి సౌజన్య తన పదవికి రాజీనామా చేశారు. బుధవారం తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో బాలక ృష?కు అందజేశారు. వ్యక్తిగత కారణాల వల్లనే రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో బాలక ృష? స్పందిస్తూ, సౌజన్య రాజీనామా పత్రం అందిన విషయం నిజమేనని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణలను పరిశీలిస్తున్న ఐరెని నర్సయ్య



**దోమకొండ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**

దోమకొండ గ్రామంలో ఇందిరమ్మ గ ృహ నిర్మాణలకు గ్రౌండ్ లెవెల్ ఫోటో క్యాప్చర్ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఐరన్ నర్సయ్య మరియు ఉప సర్పంచ్ బొమ్మరి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సింలు, మధు మరియు వార్డు సభ్యులు , గ్రామస్తులు పాల్గొనడం జరిగినది

# నిజామాబాద్ రూరల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమ ృద్ధిగా తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం ప్రజల సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివ ృద్ధి పనులు అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

ప్రజల సంక్షేమమే తన ప్రభుత్వ విధానమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ ఐక్యతతో కలిసి నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆశలు, ఆనందాలు నింపాలని, ప్రతి గ్రామం మరింత ప్రగతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గల్ఫ్ వాసిలకు పునరావాసం కల్పించాలి

**ఇందల్వాయి, డిసెంబర్ 31,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం పునరేకికరణ గురించి కార్మిక శాఖ పక్షాన ఒక కార్యచరణ తీసుకోవాలని గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధుల బ ృందం సోమవారం హైదరాబాదులోని టీ. అంజయ్య భవన్ లో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా. ఇ. గంగాధర్, ఆర్మూర్ బిజెపి శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డికి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా విషయంపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేద్దామని డా. గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంద భీమ్ రెడ్డి, సింగిరెడ్డి, నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, రత్నగిరి వంశి గౌడ్, వసంత్ రెడ్డి, గొల్లపల్లి సత్యం గౌడ్, గజ్జల అశోక్, బుర్ర తిరుపతి గౌడ్, సయ్యద్ మహబూబ్, చిట్ల మధు, తోట ధర్మేందర్, తోట రమేష్,కొక్కుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# పోచారం నీటి విడుదలపై రేపు త్రైబంధి సమావేశం

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్31(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాలకు నీరందించే పోచారం ప్రాజెక్టు యాసంగి పంట కోసం(జోన్ బి) నీటి విడుదలపై ఆయకట్టు రైతులతో శుక్రవారం త్రైబందీ సమావేశం నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయకట్టు పరిధిలోని రైతులు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 10 గంటలకు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని సూచించారు. 1

## గాంధారిలో వైభవంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



**గాంధారి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వామి ఊరేగింపు రథయాత్రను అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో పరిసరాలు మార్మోగగా, అనంతరం స్వాములకు హారలే సురేష్, రమేశ్ స్వాములు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌కు ఘన సన్మానం

**గాంధారి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ బట్టి సువర? %--% అనిల్ గౌడ్, ఉపసర్పంచ్ గాజుల క ృష?మూర్తితో పాటు గ్రామంలోని వార్డు సభ్యులందరికి కళ్యాణి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణి యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ సంక్షేమం, అభివ ృద్ధి కోసం సమష్టిగా క ృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య అభివ ృద్ధి, తాగునీటి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని సూచించారు. సన్మాన కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తామని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# కొండాపూర్‌లో సహస్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రారంభం



**నిజామాబాద్ రూరల్, డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సహస్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ని డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ పరిశ్రమ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారం కిషోర్ గౌడ్ కు చెందినది. ఈ సందర్భంగా వెల్మ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిశ్రమలు స్థాపించడంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, రైతులకు కూడా మేలు చేకూరుతుందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఆగ్రో ఆధారిత పరిశ్రమలు కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకరం రవి, ఎర్రన్న, కొండాపూర్ సర్పంచ్ మానస శ్రీధర్, కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, తండా సర్పంచ్ శోభా జీవన్ నాయక్, తాళ్ల రామడుగు సర్పంచ్ వరలక్ష్మి సంతోష్, హుస్సేన్ నగర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గడ్కోల్ గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డీ, చీమన్‌పల్లి సర్పంచ్ కళ్లెం నర్సయ్య, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, దుప్య తండా సర్పంచ్ చంధర్ నాయక్, సిరికొండ గ్రామ ఉపసర్పంచ్ శోభన్, గొప్య తండా సర్పంచ్ మంజుల సంతోష్, మెట్టు మరి తండా సర్పంచ్ తిరుపతి, ముషీర్‌నగర్ సర్పంచ్ లాస్కర్, వర్జన్ తండా సర్పంచ్ బాణావత్ మోజిరామ్, గొప్య నాయక్ తండా సర్పంచ్ మాలవత్ రవి, పాకాల సర్పంచ్ బాలు నాయక్, గడమీద తండా సర్పంచ్ కేతావత్ రాంసింగ్, సర్పల్లి తండా సర్పంచ్ చందర్ నాయక్, ఉప సర్పంచ్‌లు ధోని మోహన్, నవీన్ శ్రీకాంత్, రవి, రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు రాము, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ప్రభుత్వ ప్లాట్లపై అక్రమ కబ్జాలు సహించం. సర్పంచ్ కందగట్ల రాం చందర్




**బోధన్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**
ఎడపల్లి గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ ప్లాట్లను ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎడపల్లి గ్రామ సర్పంచ్ కందగట్ల రామచందర్ హెచ్చరించారు. బుధవారం సర్పంచ్ కందగట్ల రాం చందర్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజ్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కలిసి ఎడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్లాట్లను పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న సుమారు 14 ప్లాట్లను గతంలోనే అధికారులు, పాలకవర్గం గుర్తించినట్లు తెలిపారు. ఇటీవల ఆ ప్లాట్లను కొందరు అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారం అందడంతో సర్పంచ్ స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామపంచాయతీకి చెందిన స్థలాలలో హద్దురాళ్లు పాతి లేదా ఇతర రూపాల్లో అక్రమంగా ఆక్రమించిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఎడపల్లి పాత గ్రామం పరిధిలో, అలాగే నయాబాది కాలనీలో ఉన్న గ్రామపంచాయతీ ప్రభుత్వ ప్లాట్లను ఎవరు అక్రమంగా కబ్జా చేసినా కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు గ్రామపంచాయతీకి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజ్ గౌడ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా భోజన ప్రదర్శన మేళ.



**బోధన్ డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళ్‌పహాడ్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద ఆధ్వర్యంలో భోజన ప్రదర్శన మేళ (ఫుడ్ ఫెస్టివల్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి, ఆకర్షణీయమైన అలంకరణలతో పాఠశాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. కార్యక్రమానికి మంగళ్‌పహాడ్ గ్రామ సర్పంచ్ చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ బట్టు బాబయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుంట శ్రీనివాస్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లుగా ఎన్నికైన చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్, బట్టు బాబయ్యతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ప్రధానోపాధ్యాయురాలు వినోద గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందిని సైతం ప్రజాప్రతినిధులు సన్మానించారు. మండల స్థాయిలో తొలిసారిగా మంగళ్‌పహాడ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో భోజన ప్రదర్శన మేళను నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 59 రకాల పిండి వంటలతో కూడిన పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. పోషణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఆహార ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ పోషకాహార పదార్థాల ప్రదర్శనను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు తిలకించి విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చేపూరి వీణ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద, ఉపాధ్యాయులు శివరాజన్, కేజియా, శివ నాగలక్ష్మి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుంట శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నెయ్యి అనిత, గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, కారోబార్ సుప్పాల పద్మావతి, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్కమ్ 2026 అనే ఆంగ్ల అక్షర క్రమంలో విద్యార్థులు




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 31 (ప్రజా జ్యోతి)**
నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు "వెల్కమ్ 2026" అనే ఆంగ్ల అక్షర క్రమంలో కూర్చొని నూతన సంవత్సరానికి స్వాగతం తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, జీవితం అనేక అనుభవాలు, జ్ఞాపకాల సమ్మేళనమని పేర్కొన్నారు. రాబోయే 2026 నూతన సంవత్సరం విద్యార్థులందరికీ నూతన ఆలోచనలతో, ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేసే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంచి ఆశయాలు, సానుకూల ఆలోచనలతోవిజ్ఞానాన్నిపెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నించాలని సూచించారు. చెడు వ్యసనాలు, అనవసరమైన సామాజిక మాధ్యమాల వినియోగానికి దూరంగా ఉంటూ, సత్ ప్రవర్తనతో క్రమశిక్షణను అలవర్చుకొని భవిష్యత్తును బలంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. లక్ష్యసాధనలో పట్టుదలతో ముందుకు సాగితేనే విజయం సాధ్యమవుతుందని అన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు. మోబిన్ ఖాన్.



**రెంజల్ డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధిగా తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారం తో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి పనులు అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆశలు, ఆనందాలు నింపాలని, ప్రతి గ్రామం మరింత ప్రగతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర కానుకగా MHSRB ల్యాబ్ టెక్నీషియన్లకు ఆర్డర్ కాపీల హామీ.

**బోధన్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రజా ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా %వీనూ=దీ% ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక ఆర్డర్ కాపీలు అందజేస్తామని హామీ ఇచ్చింది. గత 2024 సంవత్సరంలో %వీనూ=దీ% ద్వారా 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులతో భారీ నోటిఫికేషన్ విడుదల చేయగా, జాబ్ క్యాలెండర్‌లో తొలి నోటిఫికేషన్‌గా దీనికి ప్రాధాన్యతనిస్తూ అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. అయితే నియామక పత్రాలు (ఆర్డర్ కాపీలు) అందించడంలో జాప్యం జరుగుతుండటంతో MHSRB ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో ప్రజాభవన్‌కు వెళ్లి ప్రభుత్వాన్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో తమకు నియామక పత్రాలు అందించి న్యాయం చేయాలని కోరారు.

దీనిపై స్పందించిన గౌరవ చిన్నారెడ్డి (%జమీ% కార్యాలయం) సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీతో చర్చించి, ఒక వారం రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ అధ్యక్షతన, గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక ఆర్డర్ కాపీలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీతో MHSRB ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు తీపి కబురు అందినట్టయింది.

